21-05-2025
బుధవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 233 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



# విచారణకు రండి


■ కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

జయభేరి, హైదరాబాద్, మే 20:

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరంపై విచారణ కమిషన్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు నోటీసులు ఇచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సమయంలో, బీఆర్ఎస్ పాలన సమయంలో కేసీఆర్ సీఎం కాగా, నీటి పారుదలశాఖా మంత్రిగా హరీష్ రావు, ఆర్థికశాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పనిచేశారు. 15 రోజుల్లో విచారణకు హాజరు కావాలని నోటీసులలో కమిషన్ పేర్కొంది. జూన్ 5వ తేదీలోగా విచారణకు హాజరు కావాలని కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ డెడ్‌లైన్ ఇచ్చింది. జూన్ 6న హరీష్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం విచారణ కమిషన్ గడువును ఇటీవల పొడిగించింది. ఇప్పటివరకూ 7 పర్యాయాలు కమిషన్

...మిగతాది 2 లో

# చంద్రబాబు మీరు గ్రేట్



జయభేరి, విజయవాడ, మే 20:

ఏపీ సీఎం చంద్రబాబును ప్రశంసిస్తూ బిల్ గేట్స్ లేఖ రాశారు. ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ బృందంతో జరిగిన ఒప్పందం, సమావేశాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబుపై ప్రశంసలు కురిపించారు. మంచి వాతావరణంలో సంప్రదింపులు జరిపామన్న బిల్ గేట్స్.. పేదలుఅట్టడుగు వర్గాల విద్య, ఆరోగ్యంలో, .. వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధిపై గేట్స్ ఫౌండేషన్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడాన్ని అభినందించారు.కొన్ని నెలల క్రితం ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ తో ఏపీ బృందం సమావేశమైంది. ఆరోగ్య రంగాన్ని పటిష్ట పరచడంతో పాటు హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్, ఏఐ అసిస్టెడ్ క్లినికల్ డెసిషన్ మేకింగ్, మెడ్‌టెక్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దడం, వ్యవసాయంలో నాణ్యమైన విత్తనాల తయారీ, సాయిల్ హెల్త్ మానిటరింగ్, తల్లీబిడ్డల ఆరోగ్యానికి మైక్రో న్యూట్రీయంట్లు అందించే అంశాలపై చర్చించారు.పాలనలో టెక్నాలజీ, ఇన్నోవేషన్‌ను బలోపేతం చేయడంతో పాటు మెరుగైన సేవలు అందించేందుకు చంద్రబాబు చూపిన ఆసక్తి, చిత్తశుద్ధి ఆయన విజన్‌కు నిదర్శనం అని బిల్ గేట్స్ కితాబిచ్చారు. ఏఐ డ్రివెన్ డిసిషన్ మేకింగ్, రియల్ టైమ్ డేటా సిస్టమ్, హ్యూమన్ క్యాపిటల్ డెవలప్ మెంట్.. చంద్రబాబు నాయకత్వ ప్రతిభను మరోసారి బయటపెట్టాయని బిల్ గేట్స్ అన్నారు.గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ సేవల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు చంద్రబాబు చేస్తున్న కృషి ఆంధ్రప్రదేశ్ తో పాటు భారత్ సహా ఇతర అల్పా ఆదాయ దేశాలకు ఉపయోగపడుతుందన్నారు గేట్స్. ఈసారి తన భారత పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే నాటికి.. మీ నాయకత్వంమన భాగస్వామ్యంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో అద్భుతమైన పురోగతి సాధిస్తారని ఆకాంక్షించారు. గేట్స్ ఫౌండేషన్‌ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యం మున్ముందు కొనసాగాలని కలిసి కట్టుగా పని చేద్దామని ఆశిస్తున్నట్లుగా చెప్పారు బిల్ గేట్స్.

# 7 నెలలు.. 25 పెళ్లిళ్లు...

భోపాల్ లో పెళ్లి ముఠా



2 లో

# భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం




ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు. రాష్ట్రం లోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావుల తో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు.

■ రాష్ట రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జయభేరి, పెద్దపల్లి :

దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామ పంచాయ తీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు. రాష్ట్రం లోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి,

...మిగతాది 2 లో

## ఆరవ రోజు అదే జోరు..




■ కాళేశ్వరంకు పోటెతిన పుష్కర భక్తులు

జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :

కాళేశ్వర నివాసోవా,కాళేశ్వర నీరిక్షణం, కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం'' అని స్తుతిస్తూ భక్తులు త్రివేణి సంగమ తీరాన పవిత్ర సరస్వతి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. ఆరవ రోజు మంగళవారం కూడా త్రివేణి సంగమం భక్తుల రాకతో కిక్కిరిసిపోతోంది. సువిశాలంగా విస్తరించిన త్రివేణి సంగమంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు చేరుకుంటున్నారు. అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానమాచరించిన భక్తులు పుణీతులై నీరాజానాలు అర్పిస్తున్నారు. 6వ రోజు కూడా భక్తుల తాకిడీ తీవ్రంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సేవలందించే విధుల్లో నిమగ్నం అయింది. త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్ల వద్ద భక్తులు నది లోపలకు వెళ్లకుండా ఉండేందుకు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బారికేడ్లు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలను, బోట్లు అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.

...మిగతాది 2 లో

# నా భర్త డీఎంకే లీడర్ల దగ్గరకు నన్ను పంపిస్తున్నాడు



జయభేరి, చెన్నై, మే 20 :

తమిళనాడుకు చెందిన ఒక మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది. రాజకీయా నేతలతో గడపాలని


...మిగతాది 2 లో




జయభేరి, కడప, మే 20:

తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు సమయం ఆసన్నం అవుతోంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడు కడపలో జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ప్రధానంగా కమిటీలు ఏర్పాటు చేశారు. భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇది. అందుకే ఘనంగా నిర్వహించాలని ప్లాన్ చేశారు. అయితే ఈసారి చేసే రాజకీయ తీర్మానాలు కీలకంగా మారనున్నాయి. మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీ మనుగడ సాధించేలా కీలక నిర్ణయాలు తీసుకొనున్నారు.

...మిగతాది 2 లో



ఎంబసీ నుంచే పాకీ పనులు

2 లో




గుట్టమీద.. గుట్టుగా... ప్రభుత్వ భూములు కబ్జా

5 లో



వామ్మో సీఎస్ఈ సీటుకు 18 లక్షలా..?

6 లో



సేమ్ టు సేమ్..

7 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆరవ రోజు అదే జోరు..

**ఆరవ రోజు...** పుష్కర నదికి మొదటి 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఆ ప్రత్యేకతననుసరించి భక్తులు దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని పురణాలు చెప్తున్నాయి. ప్రకృతిలో భాగమైన నదుల వద్ద సహజత్వాన్ని పెంపొందించేందుకు భక్తులు కూడా చొరవ తీసుకోవాలన్న సంకల్పంతోనే హైందవ ఆచారాలు పాటించాల్సి ఉంటుంది. ప్రాకృత్య ధర్మానికి మించింది మరోటి లేదన్నది చేతల్లో చూపించేందుకే పూర్వీకులు ఈ సాంప్రాదాయాలను కొనసాగించేవారు. పుష్కర నది తీరంలో 6వ రోజున ఔషధ దానం, కర్పూర దానం, చందన దానం, కస్తూరి దానం చేయాలని పురణాలు వివరించాయి. ఈ రోజు పుష్కర సరస్వతి ఒడిలో పుణ్య స్నానాలు చేసిన భక్తులు దానాలు చేయడం మంచిదని చెప్తున్నాయి. 6వ రోజైన మంగళవారం తెలంగాణ, ఏపీ, చత్తీస్ గడ్, ఒడిషా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు.

## మహానాడుకు జూనియర్

ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులను మహానాడులో భాగస్వామ్యం చేయనున్నారు. ఈసారి మహానాడుకు జూనియర్ ఎన్టీఆర్ ను పిలవాలని నిర్ణయం పార్టీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.తెలుగుదేశం పార్టీకి మహానాడు పండుగ లాంటిది. ఆ పార్టీ ఆవిర్భావము నుంచి నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఎన్టీఆర్ మరణానంతరం కూడా ఆయన జయంతి నాడు మహానాడు ను నిర్వహిస్తూ వచ్చారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కడప జిల్లాలో మహానాడు ను నిర్వహించాలని నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు కడప జిల్లాలో మహానాడు జరగనుంది. మరోవైపు నందమూరి హీరోలను భాగస్వాములను చేయాలని టిడిపి హై కమాండ్ భావిస్తోంది. అందులో భాగంగా చాలా కాలంగా పార్టీ వ్యవహారాలకు, కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న జూనియర్ ఎన్టీఆర్ ను మహానాడుకు ఆహ్వానించాలని నిర్ణయించినట్లు సమాచారం. అందుకు సంబంధించి నందమూరి బాలయ్య చొరవ తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 2009 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం జూనియర్ ఎన్టీఆర్ ప్రచారం చేశారు. తరువాత పార్టీ కార్యక్రమాలతో పాటు మహానాడులోనూ పాల్గొన్నారు. 2014లో ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. తరువాత క్రమేపి పార్టీతో పాటు కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పూర్తిగా సినిమాలకే పరిమితం అయ్యారు.అయితే 2024 ఎన్నికలకు ముందు జూనియర్ ఎన్టీఆర్ పేరు తరచూ పార్టీలో వినిపించేది. ఎన్టీఆర్ సేవలను వినియోగించుకోవాలని కేడర్ కోరేది. అయితే ఎన్టీఆర్ పార్టీతో పాటు నందమూరి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండేవారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని కొందరు ముఖ్య నేతలు జూనియర్ ఎన్టీఆర్ తో సహితంగా ఉండడం... వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై టిడిపి అంచనాలకు తగ్గట్టు ఎన్టీఆర్ స్పందించకపోవడం టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన ఆగ్రహానికి కారణమయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో టిడిపి గెలిచిన తర్వాత చంద్రబాబుతో పాటు లోకేష్ కు ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. తరువాత ఎన్టీఆర్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రానికి ఆస్కార్ అవార్డు లభించడంపై ఎన్టీఆర్ను అందరూ అభినందించారు. ఒక రకమైన సానుకూల వాతావరణం ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్టీఆర్ మహానాడుకు పిలిస్తే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. అయితే పూర్తిగా సినిమాలపైనే ఫోకస్ పెట్టారు జూనియర్ ఎన్టీఆర్. మరి టిడిపి నుంచి ఆహ్వానం వెళ్తే ఎలా స్పందిస్తారో చూడాలి.

## నా భర్త.. నన్ను పంపిస్తున్నాడు

తన భర్త ఒత్తిడి చేస్తున్నాడని, 20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకుల వద్దకు పంపడమే అతని పని అంటూ సంచలన ఆరోపణలు చేసింది. ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ యూత్ వింగ్ డిప్యూటీ సెక్రటరీగా ఉన్న దేవసేయల్ అనే వ్యక్తి భార్య ఈ ఆరోపణలు చేసింది. 40 ఏళ్ల దేవసేయల్.. తనను రాజకీయ నేతలతో గడపాలని హింసిస్తున్నాడని, తాను ఎవరిని చూపిస్తే వారితో గడపాలని టార్చర్ చేస్తున్నాడంటూ ఆరోపించింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. తనను ముక్కలుగా నరుకుతానని బెదిరిస్తున్నట్లు ఆమె పేర్కొంది. ఈ మహిళ చేసిన ఆరోపణలతో ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీ నేతలు ఈ ఆరోపణలపై స్పందించి.. అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు. అరక్కోణం జిల్లాకు చెందిన 20 ఏళ్ల కళాశాల విద్యార్థిని అయిన ఆ మహిళ, డీఎంకే యువజన విభాగం డిప్యూటీ సెక్రటరీ అని చెప్పుకునే దేవసేయల్ అనే తన భర్త ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే తన కుటుంబ సభ్యులను కాల్చి చంపుతానని బెదిరించాడని కూడా చెప్పింది. ఆమె మాట్లాడుతూ.. “కాలేజీకి వెళ్లే దారిలో అతను నాపై దాడి చేశాడు. నన్ను గాయపరిచాడు, నా ఫోన్‌ను పగలగొట్టాడు. నువ్వు ఫిర్యాదు చేస్తే ఏమీ జరగదు, పోలీసులు నాకు మద్దతు ఇస్తారు అని బెదిరించాడు. అతని కారణంగానే నేను విషం తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాను” అని ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే పార్టీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొంది. “20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకులతో పడుకోబెట్టడమే అతని పని. అతనిపై ఎప్పుడూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నేను ఫిర్యాదు చేస్తానని చెబితే, నన్ను ముక్కలు ముక్కలుగా నరికివేస్తానని బెదిరించాడు. కారులో నన్ను హింసించి, అతను చూపించిన వ్యక్తులతో పడుకోమని చెప్పాడు. అతని బెదిరింపులతో నేను నా ఇంటిని బయటికి రాలేకపోతున్నాను. దాంతో పరీక్షలకు హాజరు కాలేకపోయాను” అని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.

## విచారణకు రండి

గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ ఘోష్ చైర్మన్‌గా 2024 మార్చిలో కమిషన్ ఏర్పాటైంది. కాళేశ్వరం ప్రాజెక్టులలో అవకతవకలు, లోపాలు, నాణ్యత పరమైన ఆరోపణలపై విచారణ జరుగుతోంది. కమిషన్ ఇదివరకే 109 మంది అధికారులు, ఉద్యోగులు, సంబంధిత వ్యక్తులను విచారించి పలు వివరాలు సేకరించింది. ప్రాజెక్టులో కీలకమైన అప్పటి సీఎం కేసీఆర్, అప్పటి మంత్రులు హరీష్ రావు, ఈటలను విచారించి మరిన్ని వివరాలు సేకరించాలని కాళేశ్వరం భావిస్తోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ఈ ముగ్గురికి నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది

## 7 నెలలు.. 25 పెళ్లిళ్లు...

ఓ మహిళ కేవలం 7 నెలల్లోనే ఏకంగా 25 మందిని పెళ్లి చేసుకుంది. వామ్మో అంత మందిని ఎందుకు చేసుకుంది అని మీకు డౌట్ రావొచ్చు. ఆ పెళ్లిళ్ల వెనుక పెద్ద స్కామ్ ఉంది. అదేంటో తెలిస్తే.. పెళ్లి కానివారికి పెళ్లి సంబంధం వచ్చిందంటేనే గుండెలు జారిపోతాయ్. వయసు పైబడుతున్నా ఇంకా పెళ్లి కాని యువకులను టార్గెట్ చేసి, పెళ్లి చేసుకుని విలువైన వస్తువులతో ఉడాయిస్తున్న మహిళను రాజస్థాన్ పోలీసులు అరెస్టు చేశారు. భోపాల్‌లో సవాయ్ మాధోపూర్ పోలీసులు ఆ మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆ మహిళ కేవలం 7 నెలల వ్యవధిలోనే 25 మంది యువకులను పెళ్లి చేసుకొని మోసం చేసినట్లు బయటపడింది. ఈ స్కామ్‌లో ఆ మహిళ ఒక్కతే కాదు.. ఆమె వెనుక పెద్ద గ్యాంగే ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌కు చెందిన అనురాధ పాశ్వాన్ (23) గతంలో ఓ ఆసుపత్రిలో పనిచేసింది. భర్తతో గొడవల కారణంగా విడాకులు తీసుకున్న అనురాధ.. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌కు మకాం మార్చింది. భోపాల్‌లో నివసిస్తూ ఓ పెళ్లిళ్ల ముఠాతో చేతులు కలిపింది. పెళ్లి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న యువకులను ఈ ముఠా సభ్యులు లక్ష్యంగా చేసుకునేవారు. ఒక మంచి పెళ్లి సంబంధం ఉందని చెప్పి అనురాధ ఫొటో చూపించేవారు. ఆ తర్వాత చట్టబద్ధంగా వివాహం జరిపించి, పెళ్లి చేసినందుకు భారీగా కమీషన్ తీసుకునేవారు. అనురాధ కొద్దిరోజులు అత్తారింట్లో ఉండి, వీలు చిక్కగానే బంగారం, నగదు, ఎలక్ట్రానిక్ వస్తువులతో రాత్రికి రాత్రే ఉడాయించేది. ఇలా వివిధ రాష్ట్రాల్లో 7 నెలల్లో 25 మందిని మోసం చేసింది. సవాయ్ మాధోపూర్‌కు చెందిన విష్ణు శర్మ అనే వ్యక్తి మే 3న ఇచ్చిన ఫిర్యాదుతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. సునీత, పప్పు మీనా అనే ఇద్దరు ఏజెంట్లకు రూ.2 లక్షలు చెల్లించి అనురాధతో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నానని, ఏప్రిల్ 20న స్థానిక కోర్టులో వివాహం చేసుకున్నానని విష్ణు శర్మ చెప్పాడు. అయితే ఇంట్లోని విలువైన వస్తువులతో అనురాధ మే 2న పారిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సినీ ఫక్కీలో ఓ కానిస్టేబుల్‌ను పెళ్లికొడుకుగా పంపారు. ఏజెంట్‌తో సంప్రదింపులు జరపగా.. అనురాధ ఫొటో పంపించాడు. డైరెక్ట్‌గా కలిసి మాట్లాడాలని చిరునామా తీసుకున్న కానిస్టేబుల్.. ఆ వివరాలను ఉన్నతాధికారులకు అందించాడు. దీంతో పోలీసులు రెయిడ్ చేసి అనురాధను అదుపులోకి తీసుకున్నారు.

# ఎంబసీ నుంచే ..పాకీ పనులు

**రాయబార కార్యాలయం పేరుతో పాక్ చేసిన పాకీ పనులు అన్నీఇన్నీకావు. భారత్‌లోని ఈ రాయబార కార్యాలయాన్నే ఒక గూఢచర్య హబ్‌గా పాక్ వాడేసింది. తన కార్యకాలాపాలన్నీ ఇక్కడి నుంచే నిర్వహించసాగింది. భారతదేశంపాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత దేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.**




భారత నిఘా సంస్థలు హర్యానాలో ఒక మహిళా యూట్యూబర్, ఒక కళాశాల విద్యార్థిని అరెస్టు చేసి, ఒక గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించాయి. ఇద్దరూ పాకిస్తాన్ ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ కు రహస్య సైనిక సమాచారాన్ని లీక్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రధాన నిందితురాలు జ్యోతి మల్హోత్రా అలియాస్ జ్యోతి రాణిని హిసార్‌లో అరెస్టు చేశారు. ఆమె 3,77,000 కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లతో “ట్రావెల్ విత్ జో” అనే యూట్యూబ్ ట్రావెల్ వ్లాగ్‌ను నడుపుతోంది .2023లో ట్రావెల్ కంటెంట్ క్రియేషన్ ముసుగులో జ్యోతి పాకిస్తాన్‌ను సందర్శించిందని, కానీ పాకిస్తాన్ హైకమిషన్ అధికారి అహ్సాన్‌ఉర్‌రహీం అలియాస్ డానిష్‌తో పరిచయంతో ఆమె తప్పుదారిలో నడిచినట్లు సమాచారం.

అతనే ఆమెకు ISI కార్యకర్తలతో పరిచయం చేసినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. డానిష్‌ను గతంలో భారతదేశం నుండి బహిష్కరించారు. గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడినందుకు పర్సనాలిటీ నాన్ గ్రాటాగా ప్రకటించారు. కాగా జ్యోతి పాకిస్తాన్‌కు ఆమె అనేకసార్లు వెళ్ళిన సమయంలో పాకిస్తాన్ నిఘా అధికారులను కలుసుకుని, భారత సైనిక స్థావరాలు, కదలికలపై సున్నితమైన సమాచారాన్ని వారికి అందించడం ప్రారంభించిందని తెలుస్తోంది. జ్యోతి మల్హోత్ర కమ్యూనికేషన్‌ను నిర్వహించడానికి వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించిందని, గుర్తింపును నివారించడానికి తన ఫోన్‌లో నకిలీ పేర్లతో ISI పరిచయాలను కూడా నిల్వ చేసిందని ఆరోపించారు. ఆపాకిస్తాన్ పర్యటనకు సంబంధించిన వీడియోలు ఆమె యూట్యూబ్ ఛానెల్‌లో అందుబాటులో ఉన్నాయి. పెరుగుతున్న పాకిస్తాని గూఢచారుల అరెస్టుల సంఖ్య ప్రస్తుతం తీవ్ర చర్చణీయాంశంగా మారింది. ఇప్పటి వరకూ పాకిస్తాని గూఢచారులు 14 మందిని కేంద్ర రక్షణా దళం అరెస్ట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ సైనిక ఉద్రిక్తతల తరువాత అనుమానిత పాకిస్తానీ గూఢచారుల పై ఖటిన చర్యలు తీసుకుంటున్న కేంద్రం ఉపక్రమించింది. పాకిస్తాన్ తరపున గూఢచర్యం చేయడం, భారత సైనిక సమాచారాన్ని పాకిస్తాన్ అధికారులకు చేరవేయడం వంటి ఆరోపణలపై మూడు రాష్ట్రాల నుంచి మొత్తం 14 మందిని అరెస్టు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ 14 మంది గూఢచారులు హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌కి చెందిన వారికిగా గుర్తించారు. గూఢచర్యానికి హబ్‌గా ఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం మారడం మరో విశేషం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశంలో పట్టుబడిన పాకిస్తానీ గూఢచారులందరిలో, చాలా మందికి పాకిస్తాన్ రాయబార కార్యాలయంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

రాయబార కార్యాలయం పేరుతో భారత్‌లో ఒక గూఢచర్య హబ్‌ను పాక్ ఏర్పాటు చేసి, తన కార్యకాలాపాలు నిర్వహించసాగింది. భారతదేశంపాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత భారతదేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాత గూఢచారులుగా మారినట్లు గుర్తించారు. పాకిస్తాన్ వీసా, పాకిస్తాన్ పౌరసత్వం, డబ్బు సులభంగా లభిస్తాయని హామీ ఇవ్వడంతో గూఢచర్యానికి నిందితులు సిద్ధమైనట్లు తెలుస్తుంది. పాకిస్తాన్ ఐఎస్ఐ నిఘా వర్గాలకు చేరవేసిన సమాచారం, ఉగ్రవాదులతో సంబంధాలు, నగదు లావాదేవీలు సహా పహల్గామ్ ఉగ్రదాడి కోణాల్లో గూఢచర్యానికి పాల్పడిన వారిని దర్యాప్తు సంస్థలు పలు కోణాల్లో ప్రశ్నిస్తున్నారు.హర్యానాలోని హిసార్‌కు చెందిన యూట్యూబర్ అయిన జ్యోతి మల్హోత్రా, పాకిస్తాన్ వీసా, పాక్ స్పాన్సర్ చేసిన ట్రిప్పులు డబ్బుతో ఆకర్షితురాలై పాకిస్తాన్ రాయబార కార్యాలయంలోని ఉద్యోగి డానిష్‌తో పరిచయం ఏర్పడింది.

భారతదేశ రహస్య సమాచారాన్ని పాకిస్తాన్‌కు పంపారని, తన ట్రావెల్ బ్లాగులు, వీడియోల ద్వారా పాకిస్తాన్‌కు సమాచారాన్ని చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి.దేవిందర్ సింగ్ - హర్యానాలోని కైతాల్ నుంచి అరెస్టు. పాకిస్తాన్ రాయబార కార్యాలయ సిబ్బంది డబ్బుతోపాటు అందమైన అమ్మాయిలను కలవడం వంటి ఆఫర్లతో ఆకర్షించబడ్డాడు. పాకిస్తాన్ కు మతపరమైన పర్యటన సందర్భంగా హనీట్రాప్ బాధితుడు ఇతడు. భారత సైనిక స్థావరాల గురించి సమాచారాన్ని పాకిస్తాన్ కు పంపినట్లు ఆరోపణలు వచ్చాయి.షాజాద్ -యూపీలోని మొరాదాబాద్ నుంచి అరెస్టు. ISI ఏజెంట్ల ద్వారా పాక్ ఎంబసీ అధికారులతో పరిచయం. వ్యాపారవేత్త ముసుగులో సులభమైన పాకిస్తానీ వీసా, డబ్బుకోసం గూఢచర్యానికి పాల్పడ్డట్టు ఆరోపణలు వచ్చాయి.హర్యానాలోని నుహ్ కు చెందిన అర్మాన్.. పాకిస్తాన్ ఎంబసీ ఉద్యోగులు ఆసిఫ్ బిలోచ్, జాఫర్‌లు డబ్బు పాకిస్తాన్ వీసాతో అర్మాన్ ను ప్రలోభ పెట్టినట్లు గుర్తింపు.

నోమన్ ఇలాహి -యుపిలోని కైరానా నివాసి. హర్యానాలోని పానిపట్‌లో అరెస్టు చేశారు. పాకిస్తాన్ రాయబార కార్యాలయ ఉద్యోగులు అతన్ని కైరానాకు చెందిన ఉగ్రవాది ఇక్బాల్ కానాకు పరిచయం చేశారు. డబ్బు దురాశ కోసం యువతను ISI ఎజెండాతో అనుసంధానించే పని. పాకిస్తానీ ఏజెంట్లకు డబ్బు అందించే మధ్యవర్తి ఇతడు.గజాలా ఆమె పంజాబ్‌లోని మలేర్‌కోట్లాకు చెందినది. పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ఉద్యోగి అయిన డానిష్, వితంతువు గజాలాను వివాహం, ప్రేమ ఉచ్చులో బంధించి.. భారతదేశం అంతటా ఉన్న ISI ఏజెంట్లకు డబ్బు పంపించేవాడు. యాసిన్ మొహమ్మద్ అతను పంజాబ్ లోని మాలెర్‌కోట్లా నివాసి. పాక్ రాయబార కార్యాలయ అధికారి డానిష్ సూచనల మేరకు పాక్ వీసా కోరుకునే వ్యక్తులను గూఢచర్యం చేయడానికి ప్రేరేపించాడు.మహ్మద్ తారిఫ్ - హర్యానాలోని నుహ్‌లో అరెస్టు అయ్యాడు. పాకిస్తాన్ ఎంబసీ ఉద్యోగులు ఆసిఫ్ బిలోచ్, జాఫర్‌లు ఇచ్చే డబ్బు, పాకిస్తాన్ వీసాతో ఆకర్షితుడయ్యాడు. పంచకుల నుంచి గుర్తు తెలియని మరో నిందితుడిని అరెస్టు చేశారు.

# భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం

▶▶ మొదటిపేజీ తరువాయి

మేధావుల తో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుంద ని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారమే జూన్ 2 నాటికి నియమిస్తామని, ప్రతి సంవత్సరం రెవెన్యూ రికార్డు మాన్యువల్ గా రాసి గ్రామంలో నోటీసు బోర్డుపై అతికిస్తామని మంత్రి తెలిపారు. భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వండే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామ ని అన్నారు. కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6 వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేస్తున్నామని , వీరికి మరో వారం రోజులలో శిక్షణ ప్రారంభం అవుతుందని అన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామా లకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యల ను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ సమావేశం నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని, మొదటగా ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకు న్నామని, జూన్ రెండు లోపు ఎంపిక చేసిన పైలెట్ మండలాలోని భూ సమస్య లను పరిష్కరిస్తామని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థలో ఏదైనా సమస్య వస్తే కోర్టు వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా తహసి ల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. సిసిఎల్ఏ స్థాయిలో న్యాయం జరగకపో తే ప్రజలు కొత్తగా ఏర్పడిన ట్రిబ్యునల్ సంప్రదించ వచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి మండలం ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారుల రైతులు వద్దకు వస్తారని, రైతుకు ఎటువంటి సమస్య లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాల కతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 20 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్, రైతు భరోసా, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేదల కోసం అమలు చేశామని అన్నారు. అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా అందించేం దుకు సమీకృత గురుకులాల ను నిర్మిస్తున్నామని అన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. గిరిజనులకు ఉన్న పోడు భూములను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని 12 వేల 600 కోట్లతో చేపట్టిందని అన్నారు

రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి వర్యులు డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఎస్సారెస్పీ డీ 83,డీ86 కాల్వల క్రింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని అన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు టెండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయ ని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు. భారతదేశ సరిహద్దుల అంశంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణం గా తమ మద్దతు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గతంలో ఇందిరా గాంధీ అమెరికా నాయకత్వం ఎదిరించి పాకిస్థాన్ ను యుద్ధంలో చిత్తు చేసి ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని, నేడు అమెరికా ఒత్తిడికి తలోగ్గి రాజీపడటం దురదృష్టకరమని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్నామని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 57 వేల ఖాళీలను సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం భర్తి చేసిందని అన్నారు. గత 10 సంవత్స రాల కాలంగా గత ప్రభుత్వం అసలు గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించ లేక పోయిందని అన్నారు. రైతులకు 2 లక్షల పంట రుణ మాఫీ, సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయలు బోనస్ , రైతు కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ఎటువంటి సమస్యలు ఉన్న కోర్టు వెళ్లాల్సిన ఉండేదని, నేడు భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు.

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందని అన్నారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో సంవత్సరానికి దాదాపు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపా రు. మన పెద్దపల్లి జిల్లాలో గత పాలకుల హయాంలో లక్షా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా నేడు ప్రజా ప్రభుత్వంలో 202324 లో 2 లక్షల 58 వేల 502 మెట్రిక్ టన్నుల, 202425 లో 2 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే రైతులకు ముందస్తుగా 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లింపు చేశామని, దీనికి కృషి చేసిన కలెక్టర్, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ధూళికట్ట, ముప్పిరి తోట ,రాముల పల్లె నారాయణపూర్, కొత్తపల్లి, సుగ్లాంపల్లి గ్రామాలను కలుపుతూ రాజీవ్ రహదారి వరకు 12 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, రాబోయే 15 రోజులలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఎలిగేడు మండలానికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరు చేసుకున్నా మని, 15 రోజులలో వీటి ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

అనంతరం రైతు సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ శాఖ మంత్రి పరిష్కరించాలని కోరారు. ఎలిగేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, తహసిల్దార్ బషీరుద్దీన్, మార్కెట్ చైర్మన్ లు సంజీవ్, తిరుపతి రెడ్డి రైతులు, ప్రజాప్ర తినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే నా లక్ష్యం

- సోషల్ మీడియా సైనికులే కాంగ్రెస్ పార్టీకి అసలైన బలం, బలగం
- కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పట్టుకొమ్మ లాంటిది
- స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు పని చేయాలి
- క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే మన లక్ష్యం
- ప్రభుత్వ పథకాలను పార్టీ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి... నేనావత్ బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవరకొండ నియోజక వర్గ సోషల్ మీడియా యువ సమ్మేళనం విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ సైనికుల పాత్ర అమోఘం. యువజన కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరంతర శ్రమ, కృషి వల్లే ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతుంది అని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా వేదికగా నియోజక వర్గ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు.రైతు రుణమాఫీ, సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,యువత కోసం రాజీవ్ యువ వికాసం,ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ లాంటి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయబడుతుంది వీటిని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా,యూత్ కాంగ్రెస్ ,కార్యకర్తలు గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి, ప్రతి కార్యకర్త ఈ విషయాలు ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు... కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా నాయకత్వాన్ని బలపరిచే దిశగా ముందుకు సాగాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేది ఓ మహాసముద్రం లాంటిది. ఇందులో పనిచేసిన వారందరికీ నిస్సందేహంగా గుర్తింపు, గౌరవం, సరైన పదవులు లభిస్తాయి అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి సోషల్ మీడియా కార్యకర్త కంకణబద్ధుడై పనిచేయాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు ఏ బాధ్యత ఇచ్చిన పార్టీకి కట్టుబడి పనిచేస్తే అవకాశం ఉన్నచోట సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శిలు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, NSUI నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పైలెట్ ప్రాజెక్ట్ క్రింద డివిజన్లో దోమల నివారణ

- ఒకేసారి 10 ఫాగింగ్ మిషన్లతో ప్రారంభం
- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**జయభేరి, ఎల్బీనగర్ :**

GHMC కమిషనర్ ఆదేశాలతో ప్రజల ఆరోగ్య సూచనల ప్రకారం, ఎంచుకున్న ప్రతి జోన్‌లోని పైలెట్ ప్రాజెక్ట్ కింద, ఒక డివిజన్‌లోని ఒకే సర్కిల్ లో అన్ని పోర్టబుల్, వెహికల్ మౌంటెడ్ మెషిన్‌తో ఒకే రోజులో చేసే విధానమైన ఫాగింగ్ కార్యకలాపాలను ఎన్టమాలజీ అధికారులతో కలిసి GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాస్మోపాలిటన్ కాలనీ మెడ్ ప్లస్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద 8 PMF మరియు 2 VMFతో రెండు రోజుల్లో డివిజన్ మొత్తం ఫాగింగ్ చేసే విధంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ యొక్క యాక్షన్ ప్లాన్ వ్యూహం రచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలలో ఎన్టటమాలజీ అధికారులు S.E మాధవరెడ్డి, AE రవీంద్రారెడ్డి, EFA ప్రసాద్ మరియు కాస్మాపాలిటన్ కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ, కొట్ర రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## పదవికి గర్వపడకండి

- అది ప్రజల సేవ చేయడానికి దేవుడు ఇచ్చిన అవకాశంగా భావించండి
- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**జయభేరి, ఎల్బీనగర్ :**

మన్సూరాబాద్ డివిజన్లోని రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అహల్య బాయ్ హోల్కర్ గారి 300వ జయంతి వేడుకలు భాగంగా జిల్లా జయంతి వేడుకల కన్వీనర్ GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, నందికొండ గీత రెడ్డి కొకన్వీనర్ ఆధ్వర్యంలో కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అహల్య భాయి హోల్కర్ పేదల కోసం అన్నదానశాలలు, ఆశ్రమాలు, నీటి తొట్లు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు ప్రారంభించి, ద్వారక, కాశీ, గయా వంటి పుణ్యక్షేత్రాల్లో గుడులు, ఘాట్లు నిర్మించి అహల్య భాయి తన మేధస్సుతో మరియు దయతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు అని అన్నారు. అహల్య భాయి హోల్కర్ జయంతి వేడుకలను జిల్లా, నియోజకవర్గ మరియు డివిజన్ ల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని వారి యొక్క జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, అహల్య బాయ్ హోల్కర్ జయంతి వేడుకల రాష్ట్ర కోఆర్డినేటర్ లక్ష్మీ ప్రసన్న, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు, డివిజన్ ముఖ్యస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ లెవెల్స్ పరిశీలించిన కార్పొరేటర్




**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జలమండలి అధికారులతో కలిసి డివిజన్లోని మహేశ్వరి కాలనీలో నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులు ప్రారంభం కానున్న సందర్భంగా జలమండలి మేనేజర్ రాజుతో కలిసి లెవెల్స్ పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోవుకాలంలో కాలనీవాసులకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని మేనేజర్ కి వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి సూపెర్వైసోర్ బాలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ బోర్ పనులు ప్రారంభం



**జయభేరి, ఎల్బీనగర్ :**

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని NGO's కాలనీ స్వామి వివేకానంద పార్కులో 8,10,000 లక్షల రూపాయలతో మంజూరైన నూతన వాటర్ బోర్ పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు జగన్ రెడ్డి, శ్రీధర్ రావు, వీరస్వామి గౌడ్, శరత్ కుమార్, జైపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, సుధీర్, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, UBD సూపర్వైజర్ రాజేష్ తదితరులు ఉన్నారు.




## రాజ్ భవన్ చోరీ కేసులో ట్విస్టు

**జయభేరి, హైదరాబాద్, మే 20:**

రాజ్‌భవన్ చోరీ కేసులో మరో విషయం వెలుగులోకి వచ్చింది. ఈనెల 14వ తేదీన రాజ్ భవన్‌లోకి హెల్మెంట్ ధరించి వచ్చిన వ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. నాలుగు హార్డ్ డిస్క్ లను చోరీ చేశాడు. రాజ్ భవన్ అధికారులు ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా.. కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇంజనీర్ శ్రీనివాస్ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించి అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అయితే, గతంలోనూ ఇతన్ని పోలీసులు అరెస్టు చేశారు.రాజ్ భవన్ లో పనిచేసే తోటి మహిళా ఉద్యోగిని ఫొటోలు మార్ఫింగ్ చేసి శ్రీనివాస్ భయభ్రాంతులకు గురిచేశాడు. తనకేమీ తెలియనట్లుగా ఎవరో నాకు ఈ ఫొటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. దీంతో కలవరానికి గురైన మహిళా ఉద్యోగిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. ఆ మార్ఫింగ్ ఫొటోలను శ్రీనివాసే పంపించాడని పోలీసులు గుర్తించారు. దీంతో అతన్ని అరెస్టు చేసి వారం కిందట రిమాండ్ కు పంపారు. ఈ ఘటన తరువాత రాజ్ భవన్ అధికారులు శ్రీనివాస్ ను సస్పెండ్ చేశారు. జైలుకెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తరువాత బెయిల్ పై విడుదలయ్యాడు.

**హార్డ్ డిస్క్ ల కోసం..**

జైలు నుంచి బయటకు వచ్చిన శ్రీనివాస్ రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి రాజ్ భవన్ లోపలికి వెళ్లాడు. తన కంప్యూటర్ లో ఉన్న హార్డ్ డిస్క్ ను చోరీ చేసుకొని వెళ్లిపోయాడు. ఈ ఘటనపై రాజ్ భవన్ అధికారులు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించారు. శ్రీనివాస్ చోరీ చేసినట్లు గుర్తించారు. అతనిని అరెస్ట్ చేసి హార్డ్ డిస్క్ లను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలు ఉండటంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడినట్లు తెలిసింది. ప్రస్తుతం శ్రీనివాస్ రెండోసారి జైలుకు వెళ్లాడు.

## బ్యాటరీ పేలి వాహనాల షెడ్డు ధ్వంసం

**జయభేరి, షాద్ నగర్:**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని హైదరాబాద్ ఓల్డ్ జాతీయ రహదారి రోడ్డులో ఉన్న ధన గ్యారేజ్ లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మంగళ వారం ఉదయం తెల్లవారుజామున నాలుగున్నర గంటల సమయంలో ధన గ్యారేజ్ లో నిలిపి ఉన్న ఓ ఇండికా బ్యాటరీ పేలింది. పక్కనే ఉన్న వాహనాలకు ఈ మంటలు అంటుకోవడంతో ఆరు వాహనాలు కాలిపోయాయి. ఒక 18 మోడల్ షిఫ్ట్ డిజైర్ వాహనం కాలి బూడిద అయ్యింది. అదేవిధంగా ఆల్టో, జీతో గూడ్స్ వెహికల్, ఇండికా, రెండు హుండాయ్ ఎక్సెంట్ కార్లు మంటలకు ధ్వంసం అయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. బుచ్చిగూడ కు చెందిన ధన గ్యారేజ్ యజమాని గణేష్ ఎప్పటిలాగే రాత్రి పనులు చేసుకుని గ్యారేజ్ కు తాళం వేసి వెళ్ళిపోయారు. అయితే ఇండికా కార్లు ఏం జరిగిందో తెలియదు కానీ ఒక్కసారిగా బ్యాటరీ పేలిందని ఆ మంటలు ఇతర వాహనాలకు అంటుకొని ఇలా జరిగిందని చెబుతున్నారు. సంఘటన జరిగిన సమయంలో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు అక్కడికి హుటాహుటిన చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అప్పటికే ఆరు వాహనాలు దగ్ధం అయ్యాయి. దాదాపు 15 నుండి 20 లక్షల వరకు నష్టం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

## ఏసీపి సత్యభామ ఏంది డ్రామా..
## హైకోర్టు చెప్పిన తీరు మార్చుకోరా...

- ఇంకెన్నిసార్లు ఈ కుంటి సాకులు...
- సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్ నీకేమన్నా రాసిచ్చారా....!?
- కార్పొరేటర్ వద్దన్నాడు కాంగ్రెస్ నేత వద్దన్నాడు అంటూ ఇంకా ఎన్ని పిట్టకథలు చెప్తావు....
- తినే సొమ్ము ప్రజలది.. రాజకీయ నాయకుల వత్తాసు పలుకుతావా..!?
- చి చి దీనమ్మ జీవితం రాజీనామా చేసి పోరాదు... స్థానిక ప్రజలు మండి పాటు...

వాసవి కాలనీలో ప్రభుత్వ ఉద్యోగి అక్రమ నిర్మాణం



**జయభేరి, సరూర్ నగర్ :**

ప్రభుత్వ ఉద్యోగులు అంటే ప్రజలకు మేలు చేయరు తమ స్వార్థమే చూసుకుంటారట.... ప్రజలకు మేలు చేకూర్చాలి గాని వారే రాబందుల్లా మారి పీక్కు తినే విధంగా తయారవడం ప్రజల దౌర్భాగ్యం. ప్రభుత్వ ఉద్యోగం అంటే ఏం సక్కగా కాసులు వెనకేసుకోవచ్చు అనే విధంగా వీళ్ళ ఉద్యోగం వెలగబెడుతుంది.... దీనికి ఉదాహరణగా సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ విభాగం అగ్రభాగాన నిలుస్తుంది. సామాన్యులపై దండయాత్ర చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు బడాబాబుల కాసులకు కక్కుర్తి పడుతూ అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలకు తమ వంతు సహాయం అందిస్తూ తమ జేబులు నింపుకొంటూ ప్రజలను అధపాతాళానికి తొక్కుతూ తాము మాత్రం కోట్లాది రూపాయల అక్రమ సొమ్ముతో వైభవంలో తేలి ఆడుతున్నారు. దీనికి సరైన ఉదాహరణ వాసవి కాలనీలో ప్రభుత్వ ఉద్యోగి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం.

ఈ నిర్మాణంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎన్నిసార్లు వార్తాపత్రికల్లో సాక్షాలతో సహా వార్తలు రాసిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడు సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ విభాగంలో. అందరికీ రూల్స్ చెప్పడంలో ముందుండే ఏసీపి సత్యభామ అక్రమాలపై చర్యలు తీసుకోమంటే మాత్రం మీనమేషాలు లెక్కిస్తూ అసలు అటు వైపే కన్నెత్తి చూడకపోవడం దురదృష్టకరం.

ఒక ఉద్యోగిగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాల్సిన అధికారిని ఆ బాధ్యతను మరచి అక్రమార్కులకు చేయూతనందించడం దౌర్భాగ్యం అంటున్నారు ప్రజలు. కుంటి సాకులు చెబుతూ అక్రమార్కుల వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. బాధ్యతలు నెరవేర్చలేనప్పుడు ఉద్యోగంలో ఉండి ఏం లాభం అంటున్నారు మేధావి వర్గం.

ఇట్టి నిర్మాణంపై అవిభాజ్యమైన ప్రేమను చూపిస్తూ అక్రమార్కులకు రాజమార్గాన్ని చూపిస్తున్నారు ఇలాంటి అధికారులు. స్వయానా రాష్ట్ర హైకోర్టు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోమని ఆదేశించిన వాటిని సైతం ధిక్కరిస్తూ అక్రమార్కులకు ఆపన్న హస్తం అందిస్తూ అందిన కాడికి దండుకోవడం వీరికి పరిపాటిగా మారిందని ప్రజలు ముక్కుసూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తమ బాధ్యతను గుర్తించి కుంటి సాకులు మాని కొంతైనా ప్రజలకు మేలు చేయాలని ఆశిస్తున్నారు సామాజికవేత్తలు. తీసుకుంటున్న జీతానికి ఒక శాతమైన న్యాయం చేకూర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వ అధికారి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై వెంటనే చర్యలు చేపట్టి కూల్చివేయాల్సిందిగా కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## ఆత్మగౌరవ భవనం స్థలం జోలికి వస్తే ఖబడ్దార్

- రజక భవనానికి కేటాయించిన స్థలాన్ని కబ్జా
- స్పందించిన రెవెన్యూ అధికారులు కూల్చివేత
- తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమన్వయ కమిటీ హెచ్చరిక




**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలంలోని సర్వే 103లో రజక ఆత్మగౌరవ భవనం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే సహించేది లేదని రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొన్నే సంపత్ రజక అన్నారు. మంగళవారం నాడు మేడిపల్లి లోని రజక ఆత్మగౌరవ భవనానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించిన నాయకులు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాల కోసం కేటాయించిన స్థలాల్లో రజక జాతీకి మేడిపల్లి లోని సర్వే నెంబరు 103 లో స్థలాన్ని జీవో నెంబరు 20 ద్వారా స్థలాన్ని కేటాయించిందని కానీ కొందరు స్థానిక నాయకులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రజక ఆత్మగౌరవ భవనానికి కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని వాపోయారు. గత ఆదివారం నాడు రాత్రి కొందరు స్థానిక అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పేదల గుడిసెల ముసుగులో రజక ఆత్మగౌరవ భవనం స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేశారని దీనికి స్పందించిన రెవెన్యూ అధికారులు తమ సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారని అన్నారు. ఈ విషయమై మాజీ మంత్రి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య స్థానిక కలెక్టర్ తో మాట్లాడి త్వరగా ఫెన్సింగ్ వేసే ఏర్పాటు చేయాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో రజక సంఘాల సమన్వయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాపూర్ బాలరాజు, అబ్బోల్లా నాగేష్, సట్టు దుర్గాప్రసాద్, చిట్యాల రమేష్, చిట్యాల అబేపు విజయ్గొ,గొరుకంటి కృష్ణ, గోరుకంటి రామలింగం తదితరులు పాల్గొన్నారు

# ముత్యాలంపాలెం హత్య కేసులో 36 గంటల్లో నిందితుల అరెస్ట్

జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలోని ముత్యాలం పాలెం గ్రామంలో ఇటీవల మైలపల్లి బంగార్రాజు అనే వ్యక్తిపై కత్తులు, రాళ్లతో దాడి చేసి హత్య చేసిన కేసును పరవాడ పోలీసులు 36 గంటలలోనే ఛేదించి, మొత్తం 7 మంది నిందితులను మంగళవారం మధ్యాహ్నం 13.30 గంటల సమయంలో అరెస్ట్ చేశారు.
చింతకాయల ఎర్రయ్య అనే ముద్దాయి గతంలో మృతుడైన బంగార్రాజు వద్ద రూ.63,000/ అప్పుగా తీసుకున్నాడు. ఆ మొత్తం నుంచి రూ.45,000/ తిరిగి ఇచ్చినా, ఇంకా రూ.18,000/ బాకీగా ఉండగా, మృతుడు అప్పు విషయమై ఎర్రయ్యను పలు మార్లు అడగడం జరిగింది. మృతుడు ఈ విషయం గురించి అందరికీ చెప్తూ తనపై దుష్ప్రచారానికి పాల్పడుతున్నాడని ముద్దాయి అపోహపడుతూ మృతుని పై కక్ష పెంచుకున్నాడు. ఆ క్రమంలో 18 వ తేదీ రాత్రి పథకం ప్రకారం ముద్దాయిలు అందరూ కలిసి మృతుని పై దాడికి దిగారు. ఈ దాడిలో పాల్గొన్న నిందితులు కోవిరి కామేశ్ @ కామరాజు, కోవిరి శివాజీ, కోవిరి ముత్యాలు @ ఆర్మీ ముత్యాలు, చింతకాయల ఎర్రయ్య, కోవిరి ముత్యాలు, వాసుపల్లి ప్రవీణ్ కుమార్, కోవిరి ముత్యాలమ్మ లు కత్తులు, రాళ్లు, ఐరన్ రాడ్‌తో బంగార్రాజుపై దాడి చేసి హత్య చేశారు అని పోలీసులు తెలిపారు.
తొలుత తీవ్రంగా గాయ పడిన మృతుని బంధువులు గాజువాక RK హాస్పిటల్ లో చేర్చగా అప్పటికే చనిపోయినట్లు వేద్యలు నిర్ధారణ చేశారు.
మృతుని భార్య మైలపల్లి బంగారం ఫిర్యాదు మేరకు పరవాడ పోలీస్ శాఖ కేసు నమోదు చేసి నిందితులను పట్టుకోవడానికి పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ వల్లెం నేతృత్వంలో 5 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పరవాడ సీఐ ఆర్. మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు చేపట్టారు. నిందితులను మదుతూరు జంక్షన్ వద్ద పట్టుకున్నారు. ముద్దాయిలను పట్టుకోవడంలో పరవాడ సబ్ డివిజన్‌కు చెందిన సీఐలు గణేశ్ (అచ్చుతాపురం), నర్సింగరావు (రాంబిల్లి), పరవాడ ఎస్ఐలు బి కృష్ణారావు, వి సత్యనారాయణ, సిబ్బంది విశేషంగా శ్రమించారు. నిందితుల వద్ద నుంచి హత్యలో ఉపయోగించిన ఒక కత్తి, ఒక ఐరన్ రాడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ముత్యాలంపాలెం గ్రామంలో పరిస్థితిని పోలీసులు నిత్యం పర్యవేక్షిస్తూ, పటిష్ట బందోబస్తు చేపట్టారు. వ్యక్తిగత కారణాలతో జరిగిన ఈ ఘర్షణను ఆసరాగా తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు శాఖ హెచ్చరించింది.



# ఉగ్రవాదాన్ని అంతం చేయడమే భారత్ లక్ష్యం

- మేడ్చల్ పట్టణంలో తీరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీ ఈటల

జయభేరి, మేడ్చల్ :




ఉగ్రవాదాన్ని అంతం చేయడమే భారత్ లక్ష్యం అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. భారత త్రివిధ దళాల ఆపరేషన్ సింధూర్ విజయానికి మద్దతుగా మంగళవారం మేడ్చల్ పట్టణంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మరియు మున్సిపాలిటీ అధ్యక్షురాలు శైలజ నేతృత్వంలో మేడ్చల్ పుర వీధుల గుండా వందలాది మంది ప్రజలు మరియు బిజెపి శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ పెంచి పోషించిన ఉగ్రబూతం భారత మహిళా మణుల సింధూరాన్ని హరిస్తే భారత త్రివిధ దళాల నేతృత్వంలో పాక్ సైన్యం, ఐఎస్ఐ ప్రేరణతోనే పహల్గాంలో ఉగ్రవాదులు హేయ నరమేధానికి ప్రతిస్పందనగా 'ఆపరేషన్ సిందూర్'తో గర్జించిన భారత్ సామాన్య పౌరులకు ప్రమాదం వాటిల్లకుండా తన సార్వభౌమత్వానికి సవాలు విసురుతున్న ముష్కర మూకలపై విరుచుకుపడడం గర్వకారణం అని ఈటల పేర్కొన్నారు. అదే సమయంలో మహిళా సైనికాధికారిణులు కల్నల్ సోఫియా ఖురేషి మరియు వ్యోమికా సింగ్ ల ద్వారా మహిళా పౌరుషాన్ని చాటిన అపూర్వ విజయం అని ఆయన కొనియాడాడు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పట్లోల్ల విక్రమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మాజీ మున్సిపల్ చైర్మెన్ చంద్రా రెడ్డి, తిరంగా ర్యాలీ కన్వీనర్ సామల పవన్ రెడ్డి, కో కన్వీనర్ సంపత్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు హంస కృష్ణ గౌడ్, దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతి, నాయకులు లక్ష్మా రెడ్డి, మోహన్ రెడ్డి, గౌరారం జగన్ గౌడ్, కొండం ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, రామన్న గారి శ్రీనివాస్ గౌడ్, లవంగ శ్రీకాంత్, జకట ప్రేమ్ దాస్, హేమలత రెడ్డి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయాలి

## అసంఘటితరంగ కార్మికులకి సమగ్ర చట్టం చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి

జయభేరి, పరవాడ:




దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా పడిన నేపథ్యంలో దేశవ్యాప్త కార్మిక, కర్షక సంఘాలు చేపడుతున్న నిరసనలలో భాగంగా మంగళవారం పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారు, లేబర్ కోడ్స్ అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకు నే అవకాశం కూడా భవిష్యత్తులో కోల్పోతారని ఇది ఒక రకంగా దేశంలో నిరంకుశ విధానాలను అవలంబించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు, ఆ సమ్మె జయప్రదానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని గని శెట్టి పిలుపునిచ్చారు.
దేశవ్యాప్త కార్మిక సంఘాల నిరసన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టడం జరిగిందన్నారు. 2008 లో భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఏర్పాటు చేసి ఇప్పటికీ లక్ష 17 వేల కోట్ల రూపాయలను సెస్ రూపంలో యజమానుల నుండి, నిర్మాణ సంస్థల నుండి వసూలు చేశాయని ఆ డబ్బులను భవన నిర్మాణ కార్మిక సంక్షేమానికి ఖర్చు పెట్టకుండా సుమారు 70 వేల కోట్ల రూపాయలు ఇతర ప్రభుత్వ అవసరాలకుబదలాయించారని విమర్శించారు. మన రాష్ట్రంలో కూడా సుమారు 570 కోట్ల రూపాయలను ఇతర అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం మళ్ళించిందని విమర్శించారు. దీని వలన భవనిర్మాణ కార్మికుల సంక్షేమానికి చేయాల్సిన కృషి రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు అనేక ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అంగవైకల్యం పొందుతున్నారని వీరిని ఆదుకునేందుకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు పనులు దొరకనీ సమయంలో ఇతర ప్రభుత్వ పనులను కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన రోడ్డు రవాణా చట్టం రద్దు చేయాలని, ముఠా కార్మికులకి సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమంలో కార్మిక చట్టాలు అమలు చేయాలని ప్రమాదాల అరికట్టాలని ఫార్మా పరిశ్రమల్లో కార్మికులకు భద్రతా పరికరాలు ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొద్దపు. శ్రీనివాసరావు, కర్ణం వెంకట్రావు, వెంకటస్వామి, నాగేశ్వరరావు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడులో టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

జయభేరి, అనంతపురం:

అనంతపురం టీడీపీ మహానాడులో కలకలం కలకలం రేగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతుండగా ఓ కార్యకర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎస్సీ సెల్ నగరాధ్యక్షుడిగా ఉన్న వెంకటేశులు అనే వ్యక్తి సభ జరుగుండగానే ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పట్టించుకోవడం లేదని, పార్టీలో కష్టపడ్డ వారికి ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ఎన్నిసార్లు కలిసినా పట్టించుకోలేదని ఆరోపించారు.





# జర్నలిస్టు బోరెడ్డి అయోధ్య రెడ్డికి శుభాకాంక్షలు

జయభేరి, కాప్రా :

రాష్ట్ర సమాచార హక్కు చట్టం (RTI) కమీషనర్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు బోరెడ్డి అయోధ్య రెడ్డిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (TUWJ) మేడ్చల్ జిల్లా శాఖ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కాప్రాలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. అయోధ్యరెడ్డిని కలిసిన వారిలో TUWJ రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది బాలరాజు గౌడ్, దొంతుల వెంకట్రామిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు భాస్కర్ రెడ్డి, బి. విజయ్ కుమార్, వేముల తిరుపతి రెడ్డి, వేముల శంకర్, కే నరోత్తంరెడ్డి, ఎం, సురేష్, అదిమూలం శ్రీనివాస్, రుద్రగోని నరసింహ గౌడ్, ఏవి శ్రీధర్ రావు, శేషారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ.. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన అయోధ్య రెడ్డి జర్నలిస్టుగా రాణించడమే కాకుండా రాష్ట్ర సమాచార చట్టం కమిషనర్ గా నియమితులు కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మాజీ మేయర్

- నిధులు రావడానికి సహకరించిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో తీసుకురావడానికి పట్టువదలని విక్రమార్కుడు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అహర్నిశలు కృషి చేస్తుండనటానికి నిదర్శనం మరో 3.45కోట్లు బోడుప్పల్ కు తీసుకొని రావడం... గతంలో బోడుప్పల్ పర్యటనలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కాలనీలో డైన్ వాటర్ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సీడీఎంఎ నుండి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కట్ట మైసమ్మ వైన్స్ నుండి సాయిరాం నగర్ వరకు మిగిలి ఉన్న పవాటర్ డైన్ బాక్స్ వెయ్యడానికి నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. బోడుప్పల్ కు నిధులు తీసుకొని రావడానికి సహకరించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కి ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత శిక్షణ కార్యక్రమం




జయభేరి, మేడ్చల్ :


గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఇంజనీరింగ్ చేయాలనుకునే ఎంపీసీ విద్యార్థినులకు పలు కోర్సులలో ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు. వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు జూన్ 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం వేళల్లో 30 గంటల పాటు ప్రోగ్రామింగ్ ఫర్ ఏఐ అప్లికేషన్స్, ఇంట్రడక్షన్ టూ వెబ్ డెవలప్మెంట్, సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్, డాటా సైన్స్ ప్రొగ్రామింగ్ విత్ పైథాన్ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈ నెల 25వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7386200587, 9346 18803 నెంబర్లకు సంప్రదించాలన్నారు. విద్యార్థినులకు శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందని ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# వరంగల్ రైల్వే స్టేషన్ కొత్త లుక్ చూశారా?




జయభేరి, వరంగల్ :

కాకతీయుల చరిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ సుందరంగా రూపుదిద్దుకుంది. మే 22న పునః ప్రారంభానికి సిద్ధమవుతోన్న ఈ రైల్వే స్టేషన్ ఫొటోలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. 'అమృత్ స్టేషన్ వరంగల్.. 2024 ఫిబ్రవరిలో పనులకు శంకుస్థాపన జరగ్గా.. మే 2025 నాటికి పనులు పూర్తి కావొచ్చాయి'' అని పేర్కొంటూ గతంలో ఈ రైల్వే స్టేషన్ ఎలా ఉండేది? ఇప్పుడెలా ఉందో పోల్చేలా పలు చిత్రాలను షేర్ చేశారు. వరంగల్ రైల్వే స్టేషన్‌ను మే 22న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా పునః ప్రారంభిస్తారని వరంగల్ ఎంపీ కడియం కావ్య వెల్లడించారు. రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొనే ఈ కార్యక్రమానికి తనకు ప్రత్యేక ఆహ్వానం అందిందని ఆమె పేర్కొన్నారు. వరంగల్‌లో ఎస్కలేటర్లు, విశాలమైన పాదచారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం తదితర వసతులు వరంగల్‌లో కల్పించారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం రూ.25.11 కోట్లతో వరంగల్ రైల్వే స్టేషన్‌ను సుందరంగా తీర్చిదిద్దారని, ఇంకా కాజీపేటలో పనులు వేగంగా జరగాల్సి ఉందని ఎంపీ కావ్య తెలిపారు.



# హనుమాన్ జయంతికి ముస్తాబవ్వుతున్న ఆంజనేయుడు

- హనుమాన్ జయింతికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వహకులు

జయభేరి, పరవాడ:

ఈనెల 22 గురువారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని పరవాడ సబ్ స్టేషన్ కూడలి వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జయంతి సంబరాలు నిర్వహించాడానికి నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రోజు తెల్లవారుజాము 5 గంటల నుండే ప్రత్యేకంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించబడతాయని దాని తరువాత ఆలయం వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ నిర్వహకులు తెలియజేసారు.

# వివాహ వార్షికోత్సవ రోజు పేదలకు పండ్ల పంపిణీ



జయభేరి, డిండి :

డిండి మండలం వావిల్ కోల్ (వడ్డరి గూడెం) BRS పార్టీ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు వివాహ మహోత్సవ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు ఆశీర్వాదం తీసుకొని వివాహ మహోత్సవ సందర్భంగా కేకు కట్ చేయకుండా బీదవారికి పాలు పండ్లు పంపిణీ చేయాలని మంచి ఉద్దేశంతో బీదవారికి పాలు పండ్లు పంపిణీ చేసినారు. ఓర్సు ముత్యాలు మాట్లాడుతూ.. పుట్టినరోజు, వివాహ మహోత్సవం వేడుకలు అని దుబారా ఖర్చు చేయకుండా బీదవారికి ప్రతి ఒక్కరు ఏదోరకంగా సహాయం చేయాలని సూచించారు.

# గుట్టమీద.. గుట్టుగా...

# ప్రభుత్వ భూములు కబ్జా



- పేదల పేరుతో పాకలు.. దర్జాగా అమ్మకాలు
- ప్రధాన సూత్రధారులు ఓ ఎర్రపార్టీ నాయకులు?
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- సంక్షేమ పథకాలకు స్థలం కరువు

**జయభేరి, చర్ల :**

చర్ల మండలంలో ల్యాండ్ మాఫియా పెచ్చుమీరుతుంది. ఖాళీ స్థలాలు కనబడితే కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో పేదల పేరుతో పాకలు వేసి దర్జాగా కబ్జా చేసి అమ్ముకుంటున్నారు. చర్ల మండల కేంద్రంలోని విజయ కాలనీ, తాటిగుంపు మధ్య గల సుమారు మూడు ఎకరాల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని పేద ప్రజల కోసమే పోరాటాలు చేస్తున్నామని చెప్పుకునే ఓ ఎర్రపార్టీకి చెందిన కొందరు నాయకులు పేదలను అడ్డుపెట్టుకుని పాకలు వేసి ఆక్రమించారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.. ప్రస్తుతం ఇంటి స్థలాల ధరలకు రెక్కలు రావడంతో సర్కారు భూములను సప్పుడు చేయకుండా సదరు నాయకులు అమ్ముకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ తతంగంలో ఆ పార్టీకి చెందిన ఛోటా నాయకులతో పాటు జిల్లా స్థాయి నాయకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం వారికే కాకుండా వారి బంధువుల పేరుతో కూడా భూ ఆక్రమణలు చేసారని తెలుస్తోంది. సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఐదు సెంట్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని పలుమార్లు పోరాటాలు చేసిన నాయకులే ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమ్ముకుంటుంటే ఇంక నిరుపేదలకు ఇవ్వడానికి స్థలం ఎక్కడ మిగిలిందో వారే చెప్పాలని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పోరాటాలు చేసేది పేద ప్రజలకోసమా..... నాయకుల స్వలాభం కోసమా అని మండిపడుతున్నారు.

ఎర్రపార్టీ నాయకులే ప్రభుత్వ భూములను ఆక్రమించారనే విషయం ఆనోటా ఈనోటా బయటకు పొక్కడంతో కబ్జాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ భూమిని గతంలో 28మంది పేద గిరిజనులకు పట్టా ఇచ్చారంటూ పక్కదారి పట్టిస్తున్నారు. సదరు నేతలు చెబుతున్న భూమి వాస్తవానికి ఆది కాదన్నది ప్రజలందరికీ తెలిసిందే. 28 మందికి ఇచ్చారంటున్న భూమిలో 2021వ సంవత్సరంలో ఏకలవ్య పాఠశాల నిర్మించడానికి అధికారులు సన్నాహాలు చేయడంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడంతో అధికారులు ఏకలవ్య పాఠశాలను మరొక ప్రాంతంలో నిర్మించారు. అదే సంవత్సరంలో అధికారిక అనుమతులు లేకుండానే సర్వేయర్ కొలతలు వేయకుండానే తమంతట తామే ఒక్కొక్కరికీ 40 సెంట్ల భూమి పంపకాలు చేసారని సమాచారం. "మీ తరపున పోరాటం చేసినందుకు మేము తీసుకుంటున్నాం" అని చెప్పి 28 మందికి పంచగా మిగిలిన భూమిని నాయకత్వం వహించిన వారు తీసుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జనాభా పెరుగుతున్న దృష్ట్యా ఇంటి స్థలాలకు డిమాండ్ పెరగడంతో ఆ ఎర్ర పార్టీ నాయకుల దృష్టి ఖాళీ స్థలాల పై పడిందని...... ఎక్కడ ప్రభుత్వ భూములు కనబడితే అక్కడ పేదలను అడ్డుపెట్టుకొని కబ్జాలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. 2023 వర్షాకాలంలో వరద బాధితులకు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని పోరాటాలు జరిగాయి. ఆ పోరాటంలో భాగంగా లక్ష్మీ కాలనీ పంచాయతీ పరిధిలోని గుట్టపై వరద బాధితులు గుడిసెలు వేశారు. అయితే ఆ పోరాటానికి నాయకత్వం వహించిన నాయకులకు విజయ కాలనీ తాటిగుంపు మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమి కనపడలేదా అనే ప్రశ్నలు స్థానికుల్లో తలెత్తుతున్నాయి. ఆ భూమి కబ్జా కోరల్లో ఉంది కాబట్టే వరద బాధితులను లక్ష్మీ కాలనీ వైపు సైడ్ ట్రాక్ చేశారని వినికిడి. కబ్జాలపై కొందరు రాజకీయ నాయకులు స్థానిక తసిల్దార్ కు ఫిర్యాదు చేయడంతో ఖంగుతిన్న ఆక్రమణదారులు ఆ భూముల్లో రాత్రికి రాత్రే జెండా దిమ్మలు కట్టి ఎప్పటినుండో ఆ భూమి తమ ఆధీనంలోనే ఉందని పోరాడి సాధించుకున్నామని ప్రచారం చేస్తున్నట్లుగా తెలుస్తుంది.



### చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా ఆక్రమించి అమ్ముకుంటున్నా చర్ల రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు. పేదవారు గుడిసె వేసుకుంటే నానా నిబంధనలు చెప్పే రెవెన్యూ అధికారులకు విజయ కాలనీ శివారులో కబ్జాలు కనబడలేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూములు పరిరక్షించాల్సిన అధికారులే కబ్జాకోరులకు లోపాయికారిగా సహాయపడుతూ ఉండడంతో కబ్జాకోరలు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుందని, ఆక్రమణలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి కనుమరుగై పోతుందని స్థానికులు అంటున్నారు. కబ్జాల గురించి ఇతర పార్టీల నాయకులు ,స్థానికులు తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినా ఆయన ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తుండడంతో ఆక్రమణదారులు మరింత తెగబడుతున్నారు.

### ప్రభుత్వ భవనాలకు స్థలం కరువు

చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కబ్జా కోరల్లో ఉండడంతో ప్రభుత్వ కార్యాలయాల భవనాలకు స్థలం లేకుండా పోతుంది. ప్రజలకు ఉపయోగకరమైన కమ్యూనిటీ హాల్ వంటి భవనాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మించాలంటే ఖాళీ స్థలం లేక నిధులు వెనక్కి వెళ్తున్నాయని కొందరు అధికారులు చెప్పడం గమనార్హం. అర్హులైన నిరుపేదల కోసం అంటూ నాయకులు ఆక్రమించిన భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని ఆ భూముల్లో ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టి సొంత స్థలం లేని పేదలకు ఐదు సెంట్ల చొప్పున పంపిణీ చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## కార్మికులను బానిసలుగా మార్చే కోడులను రద్దు చేయాలి

- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

**జయభేరి, గజ్వేల్, మే 20 :**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా తెచ్చిన కోడులను వెంటనే రద్దు చేయాలని 29 కారుణ్య చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు సిఐటియు గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వర్గల్ కమాన్ చౌరస్తాలో ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం యొక్క ఉపాధి దెబ్బతీసే విధంగా, రక్షణ లేని కోడ్ లను తీసుకువచ్చి పారిశ్రామిక వర్గాలకు సేవ చేస్తుందని విమర్శించారు. ఉద్యోగ, అవకాశాలలో పర్మనెంట్ వ్యవస్థను తొలగించి కాంట్రాక్ట్ ఎంఎంఆర్ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతుందని రకరకాల పథకాల పేరుతో సంక్షేమ పథకాలు తొలగించడం జరుగుతుందని అన్నారు ఉద్యోగ భద్రత యజమానులకు అప్పగించిందని అన్నారు జిల్లాలో ప్రస్తుతం ఎనిమిది గంటల పని ఉన్నప్పుడే, అనేక పరిశ్రమలో 12 గంటల పని జరుగుతుందని అన్నారు కార్మిక శాఖ ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండడం వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. నూతన కోళ్ళ ద్వారా పనిగంటల మార్పు, హైర్ & ఫైర్ విధానం తీసుకొస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలను అరికట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలని ఉపాధి హామీలు రోజు కూలి ఆరు వంద రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి రాజులు రాజు మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమాలే ఊపిరిగా సిపిఐ ప్రయాణం

- పల్లా దేవేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**జయభేరి, కొండమల్లేపల్లి :**

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా గత వంద సంవత్సరాలుగా సిపిఐ ప్రయాణిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి మండలము చెన్నమనేని పల్లి సిపి గ్రామశాఖ మహాసభ లో ముఖ్య అతిథిగా హాజరైన దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నేవాడికి భూమి కావాలని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించినపార్టీ సిపిఐ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వాటిని అదుపు చేయకుండా పేదవారి నడ్డి విరిచే విదంగా మళ్ళీ సిలిండర్ ధర పెంచడం అన్యాయమని అన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర, ఎరువులు విత్తనాలు సబ్సిడీ మీద ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుమ్మికొండ వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరచారి, మండల నాయకులు పి శ్రీనివాస్, కల్లు చరణ్ రెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి కత్తుల భిక్షమయ్య, కాటి మల్లయ్య, ఆదాసి దుర్గయ్య, కే సైదయ్య, బి చిన ఇద్దయ్య,ch మంగమ్మ, ఏం నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కన్న కూతురిని కడతేర్చిన కసాయి తల్లి



**జయభేరి, నాగర్ కర్నూలు:**

ఏడేళ్ల కన్న కూతురిని తల్లి గొంతు నులిమి చంపి, నీటి గుంతలో పడేసి హత్య చేసింది. సదరు మహిళ గతంలో భర్తను కూడా హత్య చేసింది. నాగర్కర్నూల్ జిల్లా లింగాల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన ఎల్లమ్మ అనే మహిళ గతంలో తన భర్తను హత్య చేయగా, ఇప్పుడు తన కూతురు నందిని (7) ని కూడా గొంతు నులిమి చంపి, నీటి గుంటలో పడేసి హత్య చేసింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మెట్రో పెంచిన ధరలపై 10 శాతం తగ్గింపు



**జయభేరి, హైదరాబాద్, మే 20 :**

నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్తా దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు వెల్లడించింది. కాగా, ఇటీవల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.



## పూస్తే మట్టెలు బహుకరణ

**జయభేరి, వర్గల్, మే 20 :**

నిరుపేద మహిళలకు పెండ్లికి పూస్తే మట్టెలు అందజేసి అండగా శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ గౌడ్ నిలిచారు. వర్గల్ మండలం అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి పూస్తే మట్టెలు అందజేసి ఆర్థిక తోడున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేసి తన మానవత్వనీ చాటుకున్నారు .దయానియస్థితిలో ఉన్న ఆ పేద కుటుంబాని అదుకోవడానికి చిరు సహాయం అందించామన్నారు. వీలైనంత వరకు సహాయం చేస్తానని వారు తెలిపారు.

## లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

- కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి
- సిఐటియు మండల కన్వీనర్ మరాఠీ కృష్ణమూర్తి

**జయభేరి, జగదేవపూర్, మే 20 :**

4 లేబర్ కోడలను వెంటనే రద్దు చేయాలి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ మరాఠీ కృష్ణ మూర్తి డిమాండ్ చేశారు. స్థానిక తాసిల్దార్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేస్తూ అనంతరం డిప్యూటీ తహసిల్దార్ రఘువీరా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను నేడు ముప్పు వాటిలిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తున్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కేంద్రం బరితెగించింది అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ ముందుకు తెచ్చిందని వీటిని వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోట్ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైన ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆ పని చేయకపోగా ఉన్న ఉద్యోగాలకు ముప్పు తెస్తుందని అన్నారు. పర్మినెంట్ ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు కన్సల్టెంట్ ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ అప్రెంటిసిల పేరుతో తాత్కాలిక ఉద్యోగాలను ముందుకు తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేస్తున్నారన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి కనీసం 200 రోజులు పని కల్పించాలని రోజుకు 600 రూపాయలు హోలీ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు లోకుల నర్సింలు, లింగాల యాదయ్య, కనకమ్మ, గొల్లపల్లి కిష్టయ్య, గొల్లపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులకు ఘన సన్మానం

- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అత్యుత్తమ ఫలితాలు పొందిన టెన్త్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఘన సన్మానం




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణం లోని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన 200 మంది విద్యార్థుల కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా బాగా కష్టపడి చదివి దేవరకొండ పట్టణానికి, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. భవిష్యత్ తరాలకు దిక్సూచిగా ఉంటూ విద్యార్థులలో చైతన్యం తెస్తూ సృష్టికర్తలుగా మారి, మారుమూల ప్రాంతానికి వెలుగులు తేవాలని ఉన్నత భవిష్యత్తు కలిగి సమాజానికి సంఘానికి సంఘ శ్రేయస్సుకు సహకారిగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంగునూరి లింగయ్య, డి రుణ దేవి, ఆమంచ అంజయ్య, CH జయలక్ష్మి, వరికుప్పల శ్రీను ఆర్మీ, అబ్దుల్ కలాం, ఎండి రంజాన్ బేక్, పున్న వెంకటేష్ నేత, కొండ్రపల్లి శీను, కుంభం బాలచందర్, కడారి కొండల్, కడారి బలరాం, P లక్ష్మణ్ నాయక్, లావుడియా భాషనాయక్, ఖాదర్ బాబా, తూటు పల్లి శ్రీను, కానుగుల మోహన్ మాకం చంద్ర మౌళి, గండూరి లక్ష్మణ్, శిగ శ్రీను, మెరుగు శ్రీను, కే శిరీష, పీఏ పల్లి MEO వెంకటయ్య, చందంపేట MEO చందు నాయక్, మల్లెపల్లి MEO నాగేష్ నాయక్ పాల్గొన్నారు.

## ఆర్వీఎం ఆస్పత్రిలో అరుదైన చికిత్స

- అన్నవాహిక నుండి త్రిభుజాకారంలో ఉన్న ఎముక తొలగింపు
- ఆసుపత్రి సీఈఓ దేవరకొండ శ్రీనివాస రావు




**జయభేరి, ములుగు, మే 20 :**

మండలం పరిధిలోని లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆర్వీఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాల సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గజ్వేల్ నియోజకవర్గం, ఇటిక్యాల గ్రామానికి చెందిన తాడూరి యాదగిరి(65) గత మంగళవారం ఓ శుభకార్యంలో పాల్గొనగా, ఆ విందులో ఆహారం భుజించే సమయంలో అనుకోకుండా త్రిభుజాకారంలో ఉన్న ఎముక మింగేశాడు. ఈ క్రమంలో ఆ ఎముక గొంతు ద్వారా అన్నవాహిక వద్దకు వెళ్లి నిలిచిపోయింది. దీంతో ఆయన శ్వాసపరమైన ఇబ్బందులు ఎదుర్కోవడం, ఆహార సమస్య తలెత్తడం, కడుపునొప్పి తీవ్రమవడం తదితర సమస్యలు ఉత్పన్నమవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆర్వీఎం ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. వెంటనే స్పందించిన సంబంధిత విభాగం హెచ్ఓడి డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్, డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ వరుణ్, డాక్టర్ భావన, డాక్టర్ శ్రీనివాస్ బృందం రోగి యాదగిరికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అన్నవాహిక చివరలో త్రిభుజాకారంలో ఉన్న ఎముక ఉన్నట్లు గుర్తించారు. రోగి యాదగిరి అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి అధునాతనమైన వైద్యం గ్యాస్ట్రోస్కోపీలో నూతన సాంకేతికతను వినియోగించి ఓవిఎస్కో చికిత్స ద్వారా వైద్యుల బృందం సురక్షితంగా ఎముకను తొలగించింది. సమర్థవంతంగా ఆపరేషన్ పూర్తి కావడం, రోగికి తక్షణ నొప్పి నివారించడంతో సులభంగా ఆహారం తీసుకోవడం జరుగుతుంది. ఆపరేషన్ విజయవంతం కావడంతో ఆసుపత్రి యాజమాన్యానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే తమ ఆసుపత్రిలో అపార అనుభవం, నిష్ణాతులైన వైద్యులచే ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ యాకయ్య, సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ముఖ్యంగా రోగి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించగా, లాభపేక్షతో కాకుండా సేవాభావానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రూ 15 లక్షల ఖర్చు అయ్యే ఈ ఆపరేషన్ ఉచితంగా నిర్వహించినట్లు వారు వివరించారు.



## సన్నగా కావాలంటే ఈ జ్యూస్ తాగండి..

**ప్రస్తుత రోజుల్లో ఆకర్షణీయమైన శరీరాకృతిని కలిగి ఉండాలనే కోరిక చాలా మందిలో ఉంటుంది. అయితే బరువు తగ్గడం అనేది కేవలం ఆలోచనల్లోనే సులభంగా అనిపిస్తుంది. వాస్తవానికి చాలా మంది మొదటి రోజుల్లో ఉత్సాహంగా ప్రయత్నించినా.. కొంతకాలానికి పట్టు వదిలేస్తుంటారు. దీనికి ప్రధాన కారణం సరైన మార్గదర్శకత్వం లేకపోవడమే. కేవలం తక్కువ ఆహారం తీసుకోవడం కాకుండా.. జీవనశైలిలో కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవడం చాలా ముఖ్యం.**

ఆహారం పట్ల శ్రద్ధ చూపించడంలో భాగంగా.. శరీరానికి ఉపయోగకరంగా ఉండే కొన్ని సహజమైన జ్యూస్‌లు తీసుకోవడం ఎంతో ఉత్తమం. వాటిలో క్యారెట్ జ్యూస్ ప్రత్యేక ప్రాధాన్యం పొందింది. దీనిలో ఉండే పోషకాలు శరీరాన్ని శుభ్రపరచడంతో పాటు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. క్యారెట్ లో ఫైబర్ మోతాదులో ఉండటం వల్ల ఇది జీర్ణ వ్యవస్థను ఉత్తమంగా పని చేసేలా చేస్తుంది. బీటా కేరోటిన్, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శక్తినిచ్చే తత్వాన్ని కలిగి ఉంటాయి.

క్యారెట్ జ్యూస్ ఈ జ్యూస్ అధికంగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీన్ని తాగిన తర్వాత ఆకలి తగ్గుతుంది, తద్వారా ఎక్కువగా తినకుండా ఉంటారు. ఫలితంగా శరీరంలో కాలరీలు తగ్గడానికి తోడ్పడుతుంది. క్యారెట్ లో ఫైబర్ సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడటంతో పాటు, శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా కాపాడుతుంది. సహజమైన తీపి ఉన్నప్పటికీ దీని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించగలదు. అందుకే మధుమేహం ఉన్నవారు కూడా దీన్ని మితంగా తీసుకోవడం మంచిది.


క్యారెట్‌లో ఉండే పోషకాల ప్రభావంతో చర్మానికి ఆరోగ్యకరమైన నిగారింపు వస్తుంది. ఇది శరీరంలో సహజమైన ప్రకాశాన్ని పెంచడానికి సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్ తయారు చేయడానికి ముందుగా రెండు నుంచి మూడు తాజా క్యారెట్లు తీసుకోని శుభ్రంగా కడిగి పై పొట్టు తీసేయాలి. ఆ తర్వాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి మిక్సీలో వేయాలి. ఇప్పుడు తగినంత నీరు వేసి మళ్లీ గ్రైండ్ చేయాలి. ఇలా గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని బట్టతో వడకట్టాలి. రుచి కోసం నిమ్మరసం లేదా కొద్దిగా అల్లం కూడా కలుపుకోవచ్చు.

ఉదయం ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగితే శక్తివంతమైన ఫలితాలు లభిస్తాయి. దాంతో శరీరం టాక్సిన్లను బయటకు పంపి స్వచ్ఛతను కాపాడుతుంది. రోజూ ఇలా చేస్తే కొన్ని వారాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

ఈ జ్యూస్‌ను తాగడమే కాకుండా.. మీరు రోజూ తీసుకునే ఆహారంలో పచ్చి కూరగాయలు, ప్రోటీన్ అధికంగా ఉండే పదార్థాలను తప్పకుండా చేర్చాలి. ఉదాహరణకు చికెన్ సలాడ్, గ్రీన్ సలాడ్ వంటి ఆరోగ్యకరమైన ఎంపికలను తీసుకోవచ్చు. అంతేకాకుండా వ్యాయామాన్ని నిత్యక్రమంగా కొనసాగించడం కూడా అత్యంత అవసరం.

(*NOTE*: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)




# ఐపీఎల్‌లో 'ఎక్స్‌ట్రా' టైమ్

## ప్లే ఆఫ్స్ వేళ బీసీసీఐ కీలక నిర్ణయం

ఐపీఎల్ 18వ సీజన్ పునరుద్ధరణ తర్వాత నిబంధనలను సడలిస్తున్న బీసీసీఐ (BCCI) మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే తాత్కాలిక ఆటగాళ్లను తీసుకునేందుకు అనుమతిచ్చిన బోర్డు.. ప్లే ఆఫ్స్ నేపథ్యంలో తీపికబురు చెప్పింది. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయాన్ని పెంచుతున్నామని బీసీసీఐ తెలిపింది. ఇప్పటివరకూ ఉన్న అదనపు సమయాన్ని మరోగంటకు పొడిగించింది.

అంటే.. ఇకపై ప్రతి మ్యాచ్‌కు 120 నిమిషాలు ఎక్స్‌ట్రా టైమ్ వర్తిస్తుంది. మే 20 నుంచే ఈ నిబంధన అమల్లోకి వస్తుందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. మ్యాచ్ వేళల పొడిగింపు విషయంలో క్లాజ్ 13.7.3 ప్రకారం ఈ మార్పులు చేసినట్టు స్పష్టం చేసింది. దాంతో, వర్షం కారణంగా టాస్ ఆలస్యమైనా ఈ రెండు గంటల అదనపు సమయం కలిసి వస్తుందని ఫ్రాంచైజీలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

'ఇంతకుముందు పరిస్థితులను బట్టి లీగ్ మ్యాచ్‌లకు గంట సమయం అదనంగా కేటాయించేవాళ్లం. ఇప్పుడు ప్లే ఆఫ్స్‌ను దృష్టిలో పెట్టుకొని మరో 60 నిమిషాల్ని చేరుస్తున్నాం. ఒకవేళ మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైనా ఈ 120 నిమిషాలు ఆట రద్దు కాకుండా చూసేందుకు ఉపయోగపడుతాయి. మే 17న ఆర్సీబీ, కోల్‌కతా మ్యాచ్ వర్షార్పణం అయింది. తదుపరి మ్యాచ్‌లకు వర్ష సూచన ఉన్నందున ఐపీఎల్ కార్యనిర్వాహక మండలి ఈ నిర్ణయం తీసుకున్నాం.

మే 20 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌తో ఎక్స్‌ట్రా గంట అందుబాటులోకి వస్తుంది.

**ఫైనల్ అహ్మదాబాద్‌లోనే**

ఐపీఎల్ 18వ సీజన్‌లో మూడు ప్లే ఆఫ్స్ బెర్తులు ఖరారు కాగా.. చివరి బెర్తుకోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య పోటీ నెలకొంది. త్వరలోనే ఈ రెండింటిలో నాకౌట్‌కు దూసుకెళ్లే జట్టు ఏదో తేలిపోనుంది. ఈ సమయంలో.. ఫైనల్ వేదికపై నెలకొన్న అనిశ్చితికి బీసీసీఐ తెరదించింది. కొత్త షెడ్యూల్ ప్రకారం జూన్ 3న జరగాల్సిన టైటిల్ పోరుకు ఈడెన్ గార్డెన్ బదులు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఇవ్వనుందని భారత క్రికెట్ నియంత్రణ మండలి తెలిపింది. వరసగా సమావేశాల అనంతరం చివరకు అహ్మదాబాద్‌లోనే ఫైనల్ ఆడించాలని తీర్మానించింది. ఈ విషయాన్ని మంగళవారం బీసీసీఐ అధికారికంగా వెల్లడించింది. దాంతో, ఇన్నిరోజులుగా మీడియాలో వస్తున్న ఊహాగానాలకు ఎండ్ కార్డ్ పడినట్టైంది.



# వామ్మో సీఎస్ఈ సీటుకు 18 లక్షలా..?

- నోటిఫికేషన్ రాకముందే ఊపందుకున్న మేనేజ్‌మెంట్ కోటా అడ్మిషన్లు
- ఇంజినీరింగ్ కాలేజీల్లో భారీగా ఫీజులు
- టాప్ కాలేజీల్లో సీట్లే దొరకని పరిస్థితి
- బీ-క్యాటగిరీ సీట్లకు పెరిగిన డిమాండ్
- బెంబేలెత్తుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- ఆన్‌లైన్ భర్తీ ఏదీ?
- పట్టించుకోని సర్కారు

మారిన పరిస్థితులకు అనుగుణంగా కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) కోర్సుకు డిమాండ్ పెరిగింది. అత్యధిక మంది విద్యార్థులు అదే గ్రూప్ తీసుకుంటున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు బీక్యాటగిరీ ఫీజులను ఏటికేడు పెంచేస్తున్నాయి. టాప్ కాలేజీల్లో అదే సీఎస్ఈ గ్రూప్ బీక్యాటగిరీ సీటుకు రూ.18 లక్షలు పలుకుతున్నది. నిరుడు ఇదే కాలేజీల్లో రూ.14 నుంచి రూ.15 లక్షల వరకు వసూలు చేశారు. ఈ సారి మరింతగా డిమాండ్ పెరగడంతో అడిగినంత ఫీజులు కడతామన్నా కొన్ని టాప్ కాలేజీల్లో సీట్లే దొరకడం లేదు. దీంతో తల్లిదండ్రులకు టెన్షన్ పట్టుకున్నది. ఇంత జరుగుతున్నా సర్కారు పట్టించుకున్న దాఖలాల్లేవు. ఈ వక్రమార్గాలను నియంత్రించడమే లేదు. దీంతో కాలేజీలు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతున్నది. బీక్యాటగిరీ సీట్లను ఆన్‌లైన్‌లో భర్తీ చేస్తామని ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. కన్వీనర్ కోటా ఫీజులకు మూడు రెట్లు పెంచేలా ఓ నివేదికను రూపొందించి, సర్కారుకు సమర్పించింది. దీనిపై సర్కారు ఏదీ తేల్చలేదు. దీంతో ఈ సీట్ల దందా రెట్టింపైంది. రాష్ట్రంలో ఒకే ఒక్క కాలేజీ మాత్రమే నిబంధనల ప్రకారం బీక్యాటగిరీ సీట్లను భర్తీచేస్తున్నది. ఈ సీట్లకు సైతం కన్వీనర్ కోటా ఫీజులనే వసూలు చేస్తున్నది. మిగతా కాలేజీలన్నీ బహిరంగ మార్కెట్లో విక్రయించేస్తున్నాయి. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఓ కాలేజీలో సీఎస్ఈ సీటుకు ఫీజు రూ.18 లక్షలట. మళ్లీ ఏటా రూ.లక్ష అదనంగా సమర్పించుకోవాలట. ఇది చాలదంటూ ట్రాన్స్‌పోర్టేషన్ ఫీజు ఇతరత్ర చెల్లించాల్సిందే. మొత్తంగా ఫీజు రూ.25 లక్షలు దాటనున్నది. నర్సాపూర్‌లోని ఓ ప్రముఖ కాలేజీలో ఓ విద్యార్థి సీఎస్ఈ సీటు కోసం తల్లిదండ్రులు స్వయంగా వెళ్లి అడిగితే రూ.18 లక్షలు చెప్పారట. తల్లిదండ్రులు రూ.16 లక్షలు, రూ.17 లక్షలు వరకు అడిగినా 'నో' చెప్పారట.

గ్రేటర్ పరిధిలోని ఓ ప్రముఖ కాలేజీ నేరుగా తల్లిదండ్రులతోనే బేరసారాలకు దిగేది. కానీ ఇప్పుడు ఆ పంథా మార్చింది. ఈసారి మధ్యవర్తుల ద్వారా (కన్సల్టెన్సీ) సీట్ల బేరసారాలను నడుపుతున్నది. హైదరాబాద్‌లోని ఓ మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో అడిగినంత ఫీజు చెల్లిస్తామన్నా సీఎస్ఈ సీటు ఇవ్వలేమన్నారట. ఏఐఎంఎల్ కోర్సులో సీటు ఇస్తామని చెప్పారట.

నోటిఫికేషన్ రాక ముందే ఊపందుకున్న అడ్మిషన్లు రాష్ట్రంలో ఎప్‌సెట్ ఫలితాలు మాత్రమే విడుదలయ్యాయి. కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి ఇంకా నోటిఫికేషనే విడుదల కాలేదు. కానీ యాజమాన్య కోటా సీట్ల విక్రయాలు ఊపందుకున్నాయి. బీటెక్‌లో 30 శాతం సీట్లను బీక్యాటగిరీ కింద భర్తీ చేసుకునే అవకాశం ఉన్నది. కన్వీనర్ కోటా సీట్ల భర్తీ తర్వాత ఉన్నత విద్యామండలి బీక్యాటగిరీ సీట్ల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేస్తుంది.

**నిబంధనలు ఇవీ..**

నిబంధనల ప్రకారం కాలేజీలు మూడు భాషల దినపత్రికల్లో నోటిఫికేషన్ జారీచేయాలి. ఆయా నోటిఫికేషన్‌లో బ్రాంచీల వారీగా మేనేజ్‌మెంట్, ఎన్నారై కోటా సీట్లను ప్రకటించాలి. దరఖాస్తు విధానం, రిజిస్ట్రేషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, దరఖాస్తుకు చివరి గడువు వివరాలను స్పష్టంగా పేర్కొనాలి. యాజమాన్యాలు ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తులన్నింటినీ స్వీకరించాలి. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ (ఎక్‌నాలెడ్జ్) పత్రం కూడా అందించాలి. కోర్సుల వారీగా దరఖాస్తు చేసిన మొత్తం విద్యార్థుల జాబితాను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడంతోపాటు, నోటీస్ బోర్డులోనూ పొందుపరచాలి. ప్రతి కోర్సుకు ఎన్నారై, జేఈఈ మెయిన్, ఎంసెట్ ర్యాంకు, ఇంటర్ మార్కుల పర్సంటేజీ ఆధారంగా ప్రత్యేకంగా మెరిట్ జాబితాలను సిద్ధంచేసి, వెబ్‌సైట్‌లో, నోటీసు బోర్డులో పొందుపరచాలి. మెరిట్ ఆధారంగానే సీట్లను భర్తీచేయాలి.

**నామమాత్రపు చర్యలు**

బీటెక్ 'బీ' క్యాటగిరీ సీట్ల భర్తీలో రాష్ట్రంలోని అన్ని కాలేజీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి. ఏ కాలేజీ నిబంధనలు పాటించడంలేదన్నది బహిరంగ రహస్యం. అయినా విద్యాశాఖ నామమాత్రపు చర్యలకే పరిమితమవుతున్నది. గతంలో సీట్ల భర్తీలో కాలేజీలు భారీగా ఉల్లంఘనలకు పాల్పడ్డట్టుగా తెలంగాణ ఉన్నత విద్యామండలి గుర్తించింది. ఇష్టారీతిన సీట్లను భర్తీచేసిన 30 కాలేజీలకు మండలి నోటీసులు సైతం ఇచ్చింది. ఆయా కాలేజీలకు షోకాజ్ నోటీసులిచ్చి వివరణ కోరింది. కొన్ని కాలేజీలైతే ఈ నోటీసులకు స్పందించనేలేదు. దీంతో సంబంధిత కాలేజీల సీట్ల ర్యాటిఫికేషన్ (ఆమోదాన్ని) పెండింగ్‌లో పెట్టింది. ఆ తర్వాత యథావిధిగా ఆమోదించింది. కాలేజీలు ఉల్లంఘించడం, అధికారులు నోటీసులివ్వడం ఆ తర్వాత వదిలేయడమనే తంతు ఏటా పునరావృతమవుతూనే ఉన్నది.



# హాట్‌స్టార్‌లోకి కొత్త వెబ్ సిరీస్..

## ఇంట్రెస్టింగ్‌గా 'దేవిక అండ్ డానీ' ట్రైలర్

టాలీవుడ్ ప్రముఖ నటి రీతూ వర్మ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ వెబ్ సిరీస్‌కు బి. కిషోర్ దర్శకత్వం వహిస్తుండగా.. జాయ్ ఫిల్మ్స్ ఈ సిరీస్‌ను నిర్మిస్తోంది. సుబ్బ రాజు, సూర్య వశిష్ఠ, శివ కందుకూరి, కోవై సరళ, హర్ష చెముడు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ వెబ్ సిరీస్ జూన్ 06 నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. రీతూ వర్మ టీచర్‌గా ఆత్మలతో మట్లాడే భిన్నమైన పాత్రలో కనిపించబోతుంది.

# 'వార్ 2' టీజర్‌కి సూపర్ రెస్పాన్స్



## అభిమానులకు ఎన్టీఆర్ కృతజ్ఞతలు

నేడు నందమూరి అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కావడంతో ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఆయన నటిస్తున్న వార్ 2 నుంచి చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ యూట్యూబ్‌తో పాటు ఇతర సోషల్ మీడియాలో దూసుకుపోతుంది. అయితే ఈ టీజర్‌కి వస్తున్న రెస్పాన్స్‌కి సంబంధించి తన అభిమానులకు జూనియర్ ఎన్టీఆర్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఒక నోట్ విడుదల చేశాడు.

జూనియర్ ఎన్టీఆర్ తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తన సినీ ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, ఎప్పుడూ అభిమానులే ముందుగా గుర్తుకొస్తారని ఆయన అన్నారు. "నాకు నిరంతరం తోడుగా ఉండి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నా ప్రియమైన అభిమానులకు ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. 'వార్ 2' టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించడం పట్ల జూనియర్ ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. "వార్ 2 టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఆగస్టు 14న మీరందరూ సినిమాను చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ఆయన తెలిపారు.

అలాగే, తన శ్రేయోభిలాషులు, మీడియా, చిత్ర పరిశ్రమలోని సహోద్యోగులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. "నా శ్రేయోభిలాషులందరికీ, మీడియాకు, చిత్ర పరిశ్రమలోని నా సహోద్యోగులకు మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు బిగ్ థాంక్యూ. ఎప్పటికీ కృతజ్ఞుడిని" అంటూ తన ప్రేమను తెలియజేశారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

# యూత్ కలల రాణి..

ప్రస్తుతం దక్షిణాది సినీరంగంలో ఆమె తోపు హీరోయిన్. తమిల సినీ పరిశ్రమలో వరుస సినిమాల్లో నటించినప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు. కానీ ఇటీవల ఆమె నటించిన ఒక్క సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. దీంతో ఆమె పేరు సోషల్ మీడియాలో మారుమోగింది. నిజానికి తమిళంలో నటించిన ఈ బ్యూటికి ఇప్పుడు తెలుగులోనూ విపరీతమైన క్రేజ్ వచ్చేసింది. ప్రస్తుతం పైన ఫోటోలో కనిపిస్తున్న చిన్నారి ఎవరో గుర్తుపట్టారా..? కేవలం ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. దీంతో ఇప్పుడు తమిళం, తెలుగు భాషలలో ఆఫర్స్ అందుకుంటుంది. ఆమె మరెవరో కాదు.. డ్రాగన్ సినిమా అభిమానుల దృష్టిని ఆకర్షించిన కయాదు లోహర్. అస్సాంకు చెందిన ఈ ముద్దుగుమ్మ 2000లో జన్మించింది. ఆమె వయసు 25 సంవత్సరాలు మాత్రమే. 2021లో విడుదలైన కన్నడ చిత్రం ముగిల్ పేటే సినిమాతో కథానాయికగా అరంగేట్రం చేసింది. 2022లో విడుదలైన 'నైన్టీన్త్ సెంచరీ' అనే మలయాళ చిత్రంలో నటించింది. ఆ తర్వాత అల్లూరి, ఐ లవ్ యు వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. 2023లో విడుదలైన మలయాళ చిత్రం 'ఒరు జాతి జాతకమ్'లో నటించిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత రెండేళ్లల్లో ఒక్క సినిమా కూడా రిలీజ్ కాలేదు. కానీ ఈ ఏడాదిలో నటించిన డ్రాగన్ సినిమాతో తమిళ సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ మూవీతో ఓవర్ నైట్ స్టార్ డమ్ సంపాదించుకుంది. సోషల్ మీడియాలో స్టార్ బ్యూటీగా మారింది. దీంతో ఈ అమ్మడు పేరు ఇప్పుడు నెట్టింట మారుమోగింది. ప్రస్తుతం శింబు నటిస్తోన్న చిత్రంలో కనిపించనుంది కాయదు లోహర్. అలాగే అథర్వతో కలిసి 'ఇదయం మురళి' చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా జీవీ ప్రకాష్ సరసన ఇమ్మోర్టల్ మూవీలో నటిస్తుంది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది కాయదు లోహర్.





# సేమ్ టు సేమ్..

జరగండి జరగండి అని కియారా డైరెక్ట్‌గా అనలేదు కానీ, మెట్ గాలాలో పరిస్థితి మాత్రం యాజ్ ఇట్ ఈజ్‌గా అలాగే అనిపించింది. మెట్ గాలా స్టెప్స్ మీద కియారా యమా స్టైలిష్‌గా ఇచ్చిన ఫోజుల్ని మర్చిపోలేకపోతున్నారు జనాలు. నేను కూడా యాజ్ ఇట్ ఈజ్ సిట్యువేషన్‌లోనే ఉన్నా. మీ ప్రేమాభిమానాల్లో మునిగి ఇంకా తేలడం లేదంటూ మెట్‌గాలా ఈవెంట్‌ని గుర్తుచేసుకున్నారు కియారా. ఈ ఏడాది గేమ్ చేంజర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ లేడీ ఆగస్టులో వార్2లో పలకరించడానికి రెడీ అవుతున్నారు. బేబీ బంప్‌తో దీపిక కల్కి ప్రమోషన్లలో పాల్గొన్నట్టు, కియారా వార్2 ప్రమోషన్లకు హాజరయ్యే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఓ వైపు సినిమాలు, మరోవైపు ప్రెగ్నెన్సీని పర్ఫెక్ట్‌గానే ప్లాన్ చేసుకున్నారు కియారా. ఈ ఏడాది ఒకటికి రెండు రిలీజులున్నాయి. వచ్చే ఏడాది ఎలాగూ టాక్సిక్ ప్రేక్షకులను పలకరిస్తుంది. 2027కి ఆఫ్టర్ డెలివరీ ఫిట్‌గా తయారయ్యి ఏదో ఒక సినిమా చేసేయొచ్చు. ప్రెగ్నెంట్ అయినా.. కెరీర్ పరంగా గ్యాప్ రాకుండా బాగానే జాగ్రత్త పడ్డారు ఈ లేడీ అని మెచ్చుకుంటున్నారు జనాలు.

# సుమంత్ అనగనగా చిత్రానికి ప్రేక్షకులు ఫిదా..



టాలీవుడ్ యాక్టర్ సుమంత్ లీడ్ రోల్‌లో నటించిన ఈటీవీ విన్ ఒరిజినల్ చిత్రం అనగనగా. సన్నీ సంజయ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో సుమంత్ వ్యాస్ సార్‌గా నటించాడు. అనగనగా మే 15న ప్రేక్షకుల ముందుకొచ్చిందని తెలిసిందే. ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది.

నిజాయితీతో కూడిన స్టోరీ టెల్లింగ్, సుమంత్ ఇతర సహాయ నటీనటుల మధ్య సాగే భావోద్వేగపూరిత సన్నివేశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కాగా ఈ చిత్రం అరుదైన మైల్‌స్టోన్‌ను చేరుకుంది. అనగనగా 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి సక్సెస్‌ఫుల్‌గా స్ట్రీమింగ్ అవుతోంది. కొత్తదనంతో కూడిన సినిమాలు చేసే విషయంలో ఎప్పుడూ ముందుండే సుమంత్ సరైన కథతో ప్రేక్షకుల ముందుకొచ్చి అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో కాజల్ చౌదరి హీరోయిన్‌గా నటించగా.. మాస్టర్ విహర్ష్, అవసరాల శ్రీనివాస్, అనుహాసన్, రాకేశ్ రాచకొండ ఇతర కీలక పాత్రల్లో నటించారు. చందు రవి సంగీతం అందించాడు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com